విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230
మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 6 ఫిబ్రవరి 2025 పేజీలు : 6 వేల : 2.00

# మహాకుంభ మేళాలో ప్రధాని మోడీ పుణ్యస్నానం



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం కుంభమేళాలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రయాగ్ రాజ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ఆయన త్రివేణి సంగమం వద్ద అమృత స్నానం ఆచరించారు. పుణ్యస్నానం సమయంలో ఆయన వెంట ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు. మొదట ప్రయాగ్ రాజ్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న ప్రధాని మోడీ అక్కడి నుచి ఆరైల్ ఘాట్‌కు వెళ్లారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభ మేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరించారు. మహాకుంభమేళాకు ప్రధాని మోడీ హాజరైన సందర్భంగా ప్రధాని పర్యటించే ప్రాంతాల్లో ఎన్.ఎస్.జీ భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకుని భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాయి. జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళాలో ఫిబ్రవరి 26 మహాశివరాత్రి వరకు కొనసాగనుంది. 144ఏళ్లకు ఒకసారి..మనిషి జీవితంలో ఒకేసారి వచ్చే మహాకుంభ మేళాలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు దేశ, విదేశాలు నుంచి కూడా భక్తులు తరలిరావడం జరిగింది. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ కుంభమేళాకు హాజరవుతున్నారు.

# ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేకే సంచలన సర్వే.!




ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పూర్తయింది. ఈ క్రమంలో వివిధ సర్వే సంస్థలు తమ అంచనాలను ప్రకటించాయి. దాదాపు అన్ని సర్వే సంస్థలు బిజెపికే అధికారమని అంచనా వేశాయి. కానీ ఒక్క సర్వే మాత్రం మరోసారి ఆమ్ ఆద్మీ పార్టీ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని అంచనా వేసింది. కేకే ఎగ్జిట్ పోల్ సర్వే ప్రకారం ఆమ్ ఆద్మీ పార్టీకి 39 సీట్లు, బిజెపికి 22 సీట్లు వస్తాయని స్పష్టం చేసింది. ఇక ఏబిపి మ్యాట్రిక్ ఎగ్జిట్ పోల్స్ ప్రకారం.. ఆప్ 32 - 37, బిజెపి 35 - 40, కాంగ్రెస్ ఒక్క సీటు గెలుస్తుందని పేర్కొంది. ఇక ఆపరేషన్ చాణక్య సర్వే సంస్థ ప్రకారం.. ఆప్ 22 %-% 25, బిజెపి 22-25, కాంగ్రెస్ 6 %-% 7 అని అంచనా వేసింది. ఇక ఢిల్లీలో సుదీర్ఘకాలం తర్వాత బిజెపి అధికారం చేపట్టబోతుందని పీపుల్స్ పల్స్ %-% కోడిమో సంస్థలు తమ ఎగ్జిట్ పోల్ ఫలితాలలో వెల్లడించాయి. ఢిల్లీ ప్రజలు ఈసారి డబల్ ఇంజన్ సర్కారు వైపు నిలిచారని ప్రకటించింది. ఈ సర్వే ప్రకారం బిజెపి 51-60, ఆమ్ ఆద్మీ పార్టీ 10 %-% 19, కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా లభించకపోవచ్చునని అంచనా వేసింది. చాలా సర్వే సంస్థలు బిజెపి అధికారాన్ని చేపట్టే అవకాశాలు ఉన్నాయని అంచనా వేయగా.. కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ అధికారం చేపడుతుందని అంచనా వేసింది. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఎన్నికల వేల కేకే సర్వే అర్చన వేసిన సీట్లే తుది ఫలితాలకు మ్యాచ్ కావడంతో.. ఈ సర్వేపై భారీ అంచనాలు ఉన్నాయి.

# తీన్మార్ మల్లన్న కోసం మేం చాలా కష్టం

## అందుకు బాధగా ఉంది : మంత్రి సీతక్క



కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కోసం తాము చాలా కష్టపడ్డామని, అందుకు బాధగా ఉందని మంత్రి సీతక్క అన్నారు. తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీనా కాదా?అనేది డిసైడ్ చేసుకోవాలి. పార్టీలో ఉన్నప్పుడు పార్టీ లైన్‌లోనే మాట్లాడాలని మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. ఇదిలాఉండగా, కాంగ్రెస్ పార్టీ ప్రతీష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే కాగితాలను తీన్మార్ మల్లన్న లైవ్‌లో తగలబెట్టారు. దాని మీద ఉచ్చపోయాలని ఇంతకు ముందు సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా కులగణన సర్వే మీద మరోసారి కామెంట్స్ చేశారు. కుల గణన సర్వే పేపర్లను తగలబెట్టారు. ఉచ్చ పోస్తే తగలబడదు కాబట్టి ఉచ్చ పోయకుండా తగలబెడుతున్నానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మల్లన్న స్పష్టంచేశారు. బీసీ సర్వే తప్పుడు లెక్కలని, బీసీలను కావాలనే తక్కువ చేసి చూపించారని వ్యాఖ్యానించారు.

# సహారా బాధితులకు రూ.5 లక్షల వరకు రిఫండ్

## క్లెయిమ్ చేసిన దాదాపు 12 లక్షల మంది..!




ఏళ్ల తరబడి బాధ పడిన సహారా ఇండియా బాధితులకు క్రమంగా వాళ్ల డబ్బు తిరిగి వస్తోంది. సహారా గ్రూప్ సహకార సంఘాల్లో డబ్బులు డిపాజిట్ చేసిన 11,61,077 మందికి, 2025 జనవరి 28 వరకు, మొత్తం రూ. 2,025.75 కోట్లు తిరిగి చెల్లించినట్లు కేంద్ర హోం & సహకార శాఖ మంత్రి అమిత్ షా లోక్సభకు తెలిపారు. అమిత్ షా లోక్సభలో ఇంకా ఏం చెప్పారు. సహారా గ్రూప్ సహకార సంఘాలకు చెందిన బాధిత డిపాజిటర్లకు చెల్లింపులు "సీఆర్సీఎస్-సహారా రీఫండ్ పోర్టల్" ద్వారా జరుగుతుందని, మొత్తం ప్రక్రియ డిజిటల్గా జరుగుతుందని అమిత్ షా లోక్సభకు తెలిపారు. దీనిని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాష్ రెడ్డి ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు, అమికస్ క్యూరీ గౌరవ్ అగర్వాల్ సాయం చేస్తున్నారని వివరించారు. సరైన గుర్తింపు పత్రం & డిపాజిట్ చేసిన మొత్తానికి రుజువుల ఆధారంగా అన్ని దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలిస్తున్నామని అమిత్ షా వెల్లడించారు. ప్రస్తుతం, అర్హత కలిగిన ప్రతి డిపాజిటర్కు, వారి ఆధార్కు లింక్ అయిన బ్యాంకు ఖాతాలో గరిష్టంగా రూ. 50,000 జమ అవుతోంది. కొత్త సమాచారం ఏంటి? CRCSసహారా రీఫండ్ పోర్టల్లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, పెట్టుబడిదారులు రూ. 5,00,000 లక్షల వరకు క్లెయిమ్ చేసుకోవచ్చు. అంటే, సహారా ఇండియా సహకార సంఘాల్లో చిక్కుకుపోయిన రూ. 5 లక్షల వరకు డబ్బు వాపసు కోసం పెట్టుబడిదార్లు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 5 లక్షలకు పైగా మొత్తాల కోసం దరఖాస్తు తేదీని తరువాత ప్రకటిస్తారు. 29 మార్చి 2023 నాటి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, సహారా గ్రూప్లోని నాలుగు సహకార సంఘాల డిపాజిటర్లకు డబ్బు వాపసు ఇవ్వడానికి సీఆర్సీఎస్-సహారా రీఫండ్ పోర్టల్ను సృష్టించారు. ఆ నాలుగు సహకార సొసైటీలు:హమారా ఇండియా క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, కోల్కతా. సహారా క్రెడిట్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, లఖ్నవూ. సహారాయన్ యూనివర్సల్ మల్టీపర్పస్ సొసైటీ లిమిటెడ్, భోపాల్. స్టార్స్ మల్టీపర్పస్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, హైదరాబాద్. క్లెయిమ్ చేయడానికి ఈ పత్రాలు అవసరం. ఒక పెట్టుబడిదారు రూ. 50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని క్లెయిమ్ చేస్తుంటే, అతను తప్పనిసరిగా తన పాన్ కార్డ్ వివరాలను ఇవ్వాలి. ఇది కాకుండా, ఈ రూల్స్ కూడా పాటించాలి. పెట్టుబడిదారు, తన మొబైల్ నంబర్ను ఆధార్తో లింక్ చేయాలి. బ్యాంకు ఖాతాను ఆధార్తో అనుసంధానించడం తప్పనిసరి. సహారా కమిటీలలో జమ చేసిన మొత్తాలకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలి.

# హైదరాబాద్ ఎల్బీ నగర్‌లో విషాదం..




హైదరాబాద్ సిటీలోని ఎల్బీ నగర్‌లో విషాదం చోటుచేసుకుంది. ఓ సెల్లార్ గుంత తీస్తుండగా గోడ కూలింది. అపార్ట్‌మెంట్ కోసం తీసిన సెల్లార్‌లో పిల్లర్స్ కోసం పనులు చేస్తుండగా ఒక్కసారిగా గోడ కూలింది. ఈ ఘటనలో మొత్తం ముగ్గురు మృతి చెందగా పోలీసులు, ఫైర్ సిబ్బంది రెండు మృతదేహాలను బయటకు తీశారు. మృతి చెందిన వారు అంతా బంధువులే. మృతులు ఖమ్మం జిల్లా కొంజర్లకు చెందిన వీరయ్య, రాము(20), వాసు(21). పెద్ద అంబర్ పేట్ లో నివాసం ఉంటూ అడ్డా మీద కూలీలుగా పనికి వెళుతుండేవారు. వీరిని అడ్డా మీద నుంచి తీసుకువచ్చి కాంట్రాక్టర్ పనులు చేపిస్తున్నట్లు తెలిసింది. పోలీసులు చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రోజూలానే పనికి వచ్చిన ఆ కూలీల బతుకులు ఇలా తెల్లారిపోవడంతో విషాదం నెలకొంది.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

# ఎన్నికల నిర్వహణకు త్వరలో షెడ్యూల్

## రిలీజ్ అయ్యే అవకాశం..

తెలంగాణ లో త్వరలో ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ రిలీజ్? అయ్యే అవకాశం ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే పూర్తి చేయడంతో ఇందుకు బలం చేకూరుస్తోంది. షెడ్యూల్ ఎప్పుడు వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు ఆఫీసర్ల బృందం ఏర్పాట్లను స్పీడప్ చేస్తోంది. 12 విభాగాలుగా విభజన.. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలకు నోడల్ ఆఫీసర్లను నియమిస్తున్నారు. మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్, బ్యాలెట్ బాక్స్ మేనేజ్మెంట్, రవాణా, శిక్షణ, సామగ్రి మేనేజ్‌మెంట్, ఎంసీఎంసీ మేనేజ్‌మెంట్, ఎక్స్పెండీచర్ అకౌంట్స్, ఎక్స్పెండీచర్ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ ఎన్నికల పరిశీలకులు, బ్యాలెట్ పేపర్ మేనేజ్‌మెంట్, మీడియా మేనేజ్‌మెంట్, హెల్ప్ లైన్ గ్రీవెన్స్, రిపోర్ట్స్ రిటన్స్ మేనేజ్‌మెంట్ అని 12 విభాగాలు పనిచేస్తాయి. ఒక్కొక్క విభాగానికో ఒక్కో జిల్లా ఆఫీసర్‌ను నియమించారు. ఇందులో డీపీవో, డీపీఆర్వో, డీటీవో, డీఈవో, డీఆర్డీవో తదితరులుఉన్నారు. జీపీ ఎలక్షన్‌లు బ్యాలెట్ పద్ధతిన నిర్వహించనుండటంతో ఆయా జిల్లాల్లో బ్యాలెట్ పేపర్లుముద్రణకు కలెక్టర్లు ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులకు టెండర్లుపిలవగా.. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే టెండర్లు పూర్తి అయి, ప్రింటింగ్ పూర్తి అయ్యింది. దీంతో ఆ జిల్లాల్లో ప్రస్తుతం బ్యాలెట్ పేపర్లను జీపీలకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకు గాను ఏ జీపీలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో.. అన్ని బ్యాలెట్ పేపర్లకు సీరియల్ వైజ్‌గా నంబరింగ్ వేస్తున్నారు. ఈ నంబరింగ్ పూర్తి కాగానే.. పోలింగ్ స్టేషన్‌ల వారీగా బ్యాలెట్ పేపర్లను పంపిణీ చేయనున్నారు. గతేడాది నంబరులో ఎలక్షన్ కమిషన్ పంచాయతీ ఓటర్ లిస్టును రిలీజ్ చేసింది. ఆ లిస్టును పంచాయతీ సిబ్బంది ఆయా జీపీ నోటీసు బోర్డుల వద్ద అతికించారు. అయితే మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించడంతో చాలా మంది తమ ఓటు ఎక్కడుందనే విషయాలను తెలుసుకుంటున్నారు. ఓ వార్డులో నివాసం ఉండి మరో వార్డులో ఓటరు జాబితాలో పేరు వస్తే వాటికి సిబ్బంది సరి చేస్తున్నారు. ఇంటి పేర్లు, వయస్సు, తండ్రి పేర్లు తప్పుడగా పడితే, పంచాయతీ సిబ్బందికి చెప్పి వాటిని సరి చేయించుకుంటున్నారు. నోడల్ ఆఫీసర్లు కూడా గ్రామాలను విజిట్ చేస్తున్నారు. ఓటర్లు లిస్టు, పోలింగ్ స్టేషన్‌లను పరిశీలిస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన జహంగీర్ గౌడ్



**గజ్వేల్ ఫిబ్రవరి 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గురువన్న పేట గ్రామానికి చెందిన వర్గంటి సత్తెమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని గుర్తించి బుదవారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన స్థానిక నాయకుడు బుడిగే జహంగీర్ 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మకిలి కనకయ్య బుడుగే గురువయ్య గౌడ్, బుడిగె అశోక్ గౌడ్, బుడిగే రమేష్ గౌడ్, మకిలి నవీన్, జి కిషన్, బండారి నరేష్, వరుగంటి రమేష్, మనోజ్, సుధాకర్, బాల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో మహిళకు గాయాలు



**శంకరపట్నం:ఫిబ్రవరి05(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో కోతుల దాడిలో మహిళకు గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు.మొలంగూర్ గ్రామానికి చెందిన వెనగంటి భూలక్ష్మి (60) ఇంటి ముందు పనులు చేస్తుండగా నాలుగు కోతులు ఆమెపై పడి తీవ్రంగా గాయపరిచాయి.వెంటనే కుటుంబ సభ్యులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

## మాల ఎమ్మెల్యేలను నిలదీయాలి

**-మల్లేష్ ఉస్మానియా విద్యార్థి...**



**జహీరాబాద్ ఫిబ్రవరి 5 (మన వార్తా):** ఎస్సీ వర్గీకరణ పై సర్వే చేసిన ఏక సభ్య కమీషన్ ఛైర్మన్ శమీమ్ అక్తర్ ను ప్రశ్నించాలని, మాల శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను నిలదీయాలని ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి నాయకులు మల్లేష్ పిలుపునిచ్చారు. జహీరాబాద్ పట్టణం అంబేద్కర్ భవన్ లో బుధవారం జరిగిన మాల మహానాడు సమావేశంలో మల్లేష్ పాల్గొని మాట్లాడారు. 26 ఉపకులాలు ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్ ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరగలేదని, గురువు బాటలో శిష్యుడు అన్న రీతిలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు బాటలో రాజకీయ అనుభవం లేని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నడిచి, ఎస్సీ లను విడదీసి, వారిని ఓటర్లుగానే ఉంచేందుకు ఎస్సీ వర్గీకరణ చేశారని విమర్శించారు. ఎస్సీలు ఎదగకుండా పన్నాగం పన్నే వారిపై ఉద్యమానికి విద్యార్థి లోకంతో భవిష్యత్తు ప్రణాళికలు సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఎస్సి వర్గీకరణపై స్పందించని ఎమ్మెల్యే, ఎంపీల ను నిలదీయాలని అన్నారు.

## సర్వేపై సందేహాలు నివృత్తి చేయరా

**-డా :తిరుణహరి శేషు...**



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి05(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై బలహీన వర్గాల నుండి వస్తున్న సందేహాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని బీసీ జాక్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ తిరుణహరి శేషు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసరు. సర్వే పై సూచనలు చేయాలని అడుగుతున్న ప్రభుత్వం బీసీలు వ్యక్తం చేస్తున్న సందేహాలను అనుమానాలను ఎందుకు నివృత్తి చేయరని ప్రశ్నించారు. గత ప్రభుత్వం చేసిన సమగ్ర కుటుంబ సర్వే తప్పు అయితే మీ సర్వే కూడా తప్పు అవుతుందని అభిప్రాయపడినారు. రాష్ట్ర జనాభా విషయంలో కానీ అగ్రవర్ణాల జనాభా శాతం లో కానీ రాష్ట్ర కుటుంబాల విషయంలో వస్తున్న అనుమానాలను ప్రభుత్వం నివృత్తి చేయడం లేదు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రక్షించడానికి బీసీల జనాభా శాతాన్ని తక్కువ చేసి చూపిస్తున్నారనే అనుమానాలకి ఆరోపణలకి కూడా ప్రభుత్వం సరైన సమాధానాలు చెప్పడం లేదు అని అభిప్రాయపడ్డారు. సర్వేపై వస్తున్న అభ్యంతరాలను ప్రభుత్వం నివృత్తి చేయాలని డిమాండ్ చేసినారు.

## విద్యను వ్యాపారం గా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు



**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి 05(మనవార్త ప్రతినిధి)** :హనుమకొండజిల్లా పట్టణ కేంద్రం లో విద్యావ్యవస్థను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు. హనుమకొండ పట్టణంలో బాలసముద్రం లో నవ తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కరిక్యులం సి బి ఎస్ ఇ సిలబస్ పేరిట అడ్మిషన్ చేసుకొని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలను దండుకుంటున్న పరిస్థితులు హనుమకొండలో లో కనిపిస్తున్నాయి అని, అట్టి పాఠశాలలలో ఐఐటి మెడికల్ ఫౌండేషన్ కి ప్రభుత్వ అనుమతులు లేకపోయినా విద్యార్థులను వారి తల్లిదండ్రులను యాడ్స్ పేరిట మాయమాటలు చెప్పి అడ్మిషన్స్ చేసుకుంటున్నారను,అడ్మిషన్ తర్వాత ఒక్కో విద్యార్థి నుండి వేలకు వేల రూపాయల ఫీజులు దండుకుంటున్నారనీ, పాఠశాలలు ప్రభుత్వ నియమ నిబంధనల జీవోలకు విరుద్ధంగా నడిపిస్తూ అక్రమంగా డబ్బు సంపాదిస్తున్నారనీ,విద్యను ఒక వ్యాపారంగా మరుస్తూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న సందర్భాలు పట్టణంలో కనిపిస్తున్నాయి అని నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల పైన తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థులని వారి తల్లిదండ్రులని మాయ మాటలతో అడ్మిషన్స్ చేయించుకుని పబ్బం గడుపుతున్న ప్రైవేట్ పాఠశాల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేస్తున్నానని ఆయన అన్నారు.

## బెల్ట్ షాపులు నియంత్రించాలి పంజాల అశోక్ గౌడ్



**-బార్లని తలపిస్తున్న బెల్ట్ షాపులు...**
**-మద్యపానానికి బానిసగా మారుతున్న యువత...**
**-ప్రభుత్వం మద్యం అమ్మకాల మీద నియంత్రణ చేపట్టాలి...**

**గజ్వేల్ ఫిబ్రవరి 05(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండల పరిధిలో గల గ్రామలలో బెల్ట్ షాపులు నియంత్రించాలి అని ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాస్ రెడ్డి కి బీజేపీ ఆద్వర్యంలో రెఫరెండం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో 6 మోసాలు 66 అబద్ధాలలో ఒకటి అయిన బెల్ట్ షాపులు నియంత్రణ అని చెప్పి నేటికీ 13నేలలు అయిన గ్రామలలో బెల్ట్ షాపులు పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆనాడు రేవంత్ రెడ్డి మాట్లడుతు మేము అదికారంలోకి వస్తె బెల్ట్ షాపులు నియంత్రిస్తాం అని మాకు ప్రజల ప్రాణాలు ముఖ్యం అని బిఆర్ఎస్ ప్రభుత్వం మాదిరి మాకు ఆదాయం ముఖ్యం కాదని తెల్పండం జరిగింది కాని ఎలాంటి చర్యలు తీసుకోలేదు అదేవిధంగా అనాటి ములుగు ఎంఎల్ఏ సీతక్క ఇనాటి మంత్రివర్యులు సీతక్క ఆనాడు అసెంబ్లీ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు మాట్లాడుతూ అధ్యక్ష గ్రామలలో పగటి పూట వెళ్లాం అంటెనే భయం వేస్తుంది అని బెల్ట్ షాపుల సమయపాలన సాయంత్రం 5నుండి 10 వరకు పెట్టాలని మాట్లాడడం జరిగింది కాని ఇప్పుడు అధికారం మీ కాంగ్రెస్ పార్టీ ది ఏ కాద మీకు నిజంగా మహిళల మీద ప్రేమ వుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలియజేసి మీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం బెల్ట్ షాపులు నియంత్రించాలని డిమాండ్ చేయడం జరిగింది అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు వాంజరి రాజు, సత్యం,శాతం స్వామి,కూర స్వామి,భీం కూమర్,చాకలి రాజు, నరసింహ రెడ్డి,అనిల్, ప్రసాద్,మహెష్,గణపతి, ఆనంద్ తదితరులు పాల్గొన్నడం జరిగింది.

## సనాతన ధర్మంలో భాగంగా, రాజ్యాధికారానికి దూరంగా ఉంచేందుకే వర్గీకరణ



**జహీరాబాద్, ఫిబ్రవరి 5 (మన వార్తా):** సనాతన ధర్మం లో భాగంగానే ఎస్సీ వర్గీకరణ చేశారని స్టడీ సర్కిల్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాల మహానాడు జహీరాబాద్ కమిటి సలహాదారులు మొగులయ్య గౌతం అన్నారు. జహీరాబాద్ పట్టణం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భవన్ లో ఎస్సి వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ నిర్వహించిన మీడియా సమావేశంలో మొగులయ్య గౌతం ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. రోజు రోజు కు ఎస్సీ రిజర్వేషన్లు సనాతన ధర్మంలో కొట్టుకు పోయే పరిస్థితులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. శాసన సభలో ప్రవేశ పెట్టిన ఎస్సి వర్గీకరణ ఏక సభ్య కమిటీ లో సభ్యులంతా అగ్రవర్ణాల వారే ఉన్నారని, ఎలాంటి చర్చ జరగకుండానే, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఎస్సీ విడదీత బిల్లును మనువాదులే ఆమోదం తెలిపారని విమర్శించారు. ఎస్సీ లను విడదీయడానికి మందకృష్ణ మాదిగ ను ఆయుధంగా వాడుకున్నారని విచారం వ్యక్తం చేశారు. మాల, మాదిగలపై జరిగే అగ్రవర్ణాల దాడులను ఎస్సీలు దళిత మహాసభ, దళిత నాయకత్వం పేరుతో తిప్పికొట్టే వారని, అలాంటి దళితుల ఐకమత్యాన్ని విడదీయడానికి పన్నిన కుట్రతో మనువాదులు ఎస్సీ లను విడదీశారని అన్నారు. ఐక్యంగా ఉన్న ఎస్సీ లను రాజ్యాధికారానికి దూరంగా ఉంచేందుకు వర్గీకరణకు పూనుకున్నారన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఉన్న వర్గీకరణను, మాల, మాల ఉపకులాలు వ్యతిరేకించాలని మొగులయ్య గౌతం పిలుపునిచ్చారు. సమావేశంలో మాల మహానాడు జిల్లా నాయకులు దీపక్ ఆకాశ్, జహీరాబాద్ అధ్యక్షులు దిలీప్, ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి నాయకులు మల్లేష్, ఎస్ఎస్ డి నాయకులు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లొ వున్నా ఫీజు రియాంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి




**వేములవాడ ఫిబ్రవరి 05 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** ఈసందర్బంగా వేములవాడ లొ చల్మెడ నివాసంలో బి ఆర్ ఎస్వి పెట్టిన ప్రెస్ మీట్ లొ వేములవాడ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి చిన్న చూపు చూస్తుందిని ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయక విద్యార్థుల భవిష్యత్తు నాశనం చేస్తూ కళాశాల యాజమాన్యం రియాంబర్స్మెంట్ విడుదల కాకా కళాశాలు ముసివేసే పరిస్థితి వచ్చిందని విద్యార్థుల సర్టిఫికెట్ కోసం కళాశాలలకు వెళ్తే విద్యార్థుల రియాంబర్స్మెంట్ వస్తేనే సర్టిఫికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదురుకొంటున్నారుని తెలంగాణ విద్యార్థులకు మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరుకు విద్యాశాఖ పై సీఎం రివ్వు చేయకపోవడం విద్యార్థులను విస్మరిస్తున్నారుని వెంటనే ప్రభుత్వం పెండింగ్ లొ వున్నా 4600 కోట్ల ఫీజు రియాంబర్స్మెంట్ విడుదల చేయాలిని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తాం అన్నారు. కార్యక్రమంలొ తుమ్మల దిలీప్. ఫార్వేజ్. రఫీ. శివ. రాకేష్. సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం



**-కాంగ్రెస్ పార్టీకి మాదిగ జాతి రుణపడి ఉంటుంది...**
**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్...**
**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం...**

దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ కులాల చిరకాల వాంఛ అయిన వర్గీకరణ ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశ చరిత్రలోనే మొదటి సీఎం అని కాంగ్రెస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఆయన మాట్లాడుతూ బుధవారం రోజున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కులగనన కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి, బీసీ జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా పరకాల పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం సామాజికంగా, రాజకీయంగా తెలంగాణలోని బీసీల వెనుకబాటుతనాన్ని గుర్తించి సమగ్ర సర్వే జరిపి, చట్టసభల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తున్న గొప్ప సీఎం రేవంత్ రెడ్డి అని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ కులాలు వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్న సందర్భంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వెలువడిన గంటలోనే స్పందించి ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఎస్సీ వర్గీకరణ తో వారి కుటుంబాలలో వెలుగులు నింపిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి గత 30 40 సంవత్సరాల నుండి సుదీర్ఘ పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ గారు ఈరోజు మాదిగ జాతి మరియు మాదిగ ఉపకులాలకు న్యాయం చేసిన వారు ఈరోజు వారి స్ఫూర్తి వారి పోరాట ఫలితాన్ని చూసి చదివించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఈరోజు వర్గీకరణ అసెంబ్లీలో బిల్లు పెట్టడం చాలా సంతోషకరమైన విషయమని అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ 59 కులాలను మూడు విభాగాలుగా చేసి 15 కులాలు ఒక భాగం రెండో భాగం 18 కులాలు మూడో భాగం 26 కులాలు కలిపి ఈరోజు మేమంతా మాకంత అనే సంకల్పాన్ని వారు నిజం చేసిన మహా నాయకుడు ఈరోజు దేశ చరిత్రలో గొప్ప సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది అని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో, మాజీ కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ మడికొండ సంపత్ చిన్నాల గోనాథ్ ఎక్స్ ఎంపీపీ ఉంటే రామ్మూర్తి మెరుగు శ్రీశైలం మడికొండ శీను అబ్బ శ్రీనివాస్ ఒంటరి శ్రావణ్ పోరండ్ల వేణు రఘునారాయణ రఘుపతి గౌడ్ సదన నందన్ గౌడ్ పసుల రమేష్ అనిల్ ఏకరాజు దారణ వేణుగోపాల్ పసుల విజయ లక్కం వసంత బొమ్మగంటి చంద్రమౌళి అలేటి రాజు ఎండి జాఫర్ లాడే శ్రీకాంత్ మచ్చ సుమన్ జెమిని గడ్డం శివ చంద్రమౌళి రమేష్ మొగిలి రమేష్ శీను మల్లేష్ చందు ఆది తాజ్ బాబా మరియు తదితరులు పాల్గొన్నారు.

## సువాలి ఉద్యోగులను మళ్లీ విధుల్లోకి తీసుకోవాలి....



**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సువాలీ ఎస్టేట్లో జ్యుక్షియో డేటా కన్సోలేషన్ సంస్థలో పనిచేస్తున్న దాదాపు 900 మంది ఉద్యోగస్తులను అకారణంగా సంస్థ యజమాన్యం తొలగించడం దారుణమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం రోజు ఉద్యోగస్తుల సమస్యలను స్థానిక అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కు వినతి పత్రం ద్వారా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ యజమాన్యం ఉద్యోగస్తులను మహిళలు అని చూడకుండా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ ఎలాంటి నోటీసులు లేకుండా వారిని ఉద్యోగం నుండి తొలగిస్తున్నామని బలవంతంగా సంతకాలు చేయించి వారి మెయిల్ పాస్వర్డ్ లను తీసుకొని స్వచ్ఛందంగా ఉద్యోగాలను విరమిస్తున్నట్లు రాతపూర్వక ఒప్పంద పత్రాలను తయారు చేసి ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు అన్నారు. వెంటనే యజమాన్యంపై చట్టరీత్యా ఉద్యోగస్తులకు రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలను కల్పిస్తూ తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ , సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్ , డివైఎఫ్ఐ నాయకులు షేక్ రియాజ్ , సాజిద్ , సోహెల్ , ఫయాజ్ , ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పంగరెక్కల స్వామి ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా....



**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

గత అయిదు రోజులుగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన కారణంగా స్థానిక 8వ వార్డు పరిధిలో గల జంకానగూడెం , ఖాజీ మహేళ్ల , సీతానగర్ ప్రజలకు అ ప్రాంతంలో ఉన్న బోర్లు కాలిపోయిన పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరిగింది. ఇట్టి నీటి సరఫరా విషయంలో ఇల్లు ఇల్లు తిరుగుతూ స్థానిక మాజీ కౌన్సిలర్ పంగరెక్లల స్వామి ఆధ్వర్యంలో ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాలం వెళ్లదీస్తూ కౌన్సిల్ పీరియడ్ అయిపోయిందన్న అపోహలో ఉండి ప్రజలకు అవసరమైన నీటి సరఫరాలో అంతరాయం కలిపిస్తే ఊరుకునేది లేదని అధికారం ఉన్న లేకున్నా ప్రజల వెంట ఉ ంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రత్యేక అధికారి పరిపాలనలో మౌలిక సదుపాయాల కల్పనకు అందరికీ సముచిత న్యాయం చేసేలా ఎప్పటికప్పుడు డిమాండ్ చేస్తామని స్థానిక 8వ మాజీ వార్డు సభ్యులు పంగరెక్కల స్వామి తెలిపారు.

## పొనగంటి మల్లయ్య కు ఘన సన్మానం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):**

తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి మల్లయ్య ను కాలని వసూలు ఘనంగా సన్మానం చేశారు. వర్డులోని ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు సకాలంలో పరిష్కరించి వార్డు అభివృద్ధికి తోడ్పడిన జమ్మికుంట మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ పోనగంటి మల్లయ్య ను వార్డు ప్రజలు,సన్నిహితులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా సేవలందించి ప్రజల మన్ననలు పొందారాని వార్డు అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నాడని, వార్డులో ప్రతి గల్లీలో సిసి రోడ్లు,డ్రైనేజీలు, నిర్మించి, త్రాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇంటింటికి నల్ల కలెక్షన్ ఇచ్చి నీటి సౌకర్యం కల్పించారని వార్డు ప్రజలు తెలిపారు. ఐదు సంవత్సరాలుగా వార్డు ప్రజలకు ఎంతో సేవ చేశారాని చెప్పారు. ప్రజా సేవలోనే వుండాలని కోరారు. ఈ సందర్భంగా మాజి కౌన్సిలర్ మల్లయ్య మాట్లాడుతూ ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ కౌన్సిలర్ గెలుపు కోసం సహకరించి అత్యధిక మెజారిటీతో గెలుపుకు కారకులైన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధికి తోడ్పడిన ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు,సన్నిహితులు,అభిమానులు పాల్గొన్నారు.

## టాలెంట్ విద్యార్థికి ప్రశంసల వెల్లువ..




**హుజూరాబాద్, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):**

మండల స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రధమ స్థాయి బహుమతి పొందిన పెద్దపావయ్య పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన పాకాల యశ్వంత్ రెడ్డిని ఆ పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిహెచ్ అనురాధ విద్యార్థిని అనునిత్యం గైడ్ చేసి మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిపిన ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు ఆవుల పద్మశ్రీ ని ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుగుణ, ఆవుల పద్మశ్రీ, బేతి తిరుపతి రెడ్డి,మందుల వెంకట రమణారెడ్డి, మావిడాల సతీష్ కుమార్, ఎర్రి శ్రీనివాస్ రెడ్డి, మంద రమేష్ బాబు,దూడ సత్యానందం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7 న మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో జరగవలసిన లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన వాయిదా



**-త్వరలో కొత్త తేదీని ప్రకటించనున్న మందకృష్ణ మాదిగ ...**

**-మంద కుమార్ మాదిగ...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి05(మనవార్త ప్రతినిధి):** ఎస్సీల వర్గీకరణ అమలు చేయకుండా జాప్యం చేస్తున్నా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఈనెల 7న హైదరాబాదులో జరగవలసిన లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎంఎస్పీ జాతీయ నేత మంద కుమార్ మాదిగ తెలిపారు. హనుమకొండ భదవారం రోజున హరిత హెూటల్లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎం ఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల జనాభాలో అధిక భాగంలో ఉన్న మాదిగలకు కేటాయించిన రిజర్వేషన్ శాతాన్ని పెంచి 11 శాతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేవలం మాలలకు లాభం అయ్యేలా వర్గీకరణ చేసిందని దాన్ని వెంటనే సవరించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఎస్సీల ఏ బి సి గ్రూపుల రిజర్వేషన్ శాతాన్ని ఏ కేటగిరికి ఒక శాతం మాదిగ ఉపకులాలకు 11 శాతం సి.కేటగిరిలో ఉన్న మాల ఉపకులాలకు మూడు శాతం ఇవ్వాలని లేని పక్షంలో త్వరలో మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్షల డప్పులు వేల గొంతుల మాదిగల మహా ప్రదర్శనకు సంఘీభావం తెలిపిన సమస్త సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 7 న జరగవలసిన లక్షల డప్పులు వేల గొంతుల మహా ప్రదర్శన తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మరియు త్వరలో మా రిజర్వేషన్ శాతాన్ని 11 కు పెంచే విధంగా ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడం కోసం త్వరలో లక్షల డప్పులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన తేదీని మందకృష్ణ మాదిగ ప్రకటిస్తారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ పి జాతీయ నేత వేల్పుల సూరన్న కాపు ,ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ ,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ , ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ ,ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,మరియు ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ నాయకులు అక్కెనకుంట వెంకటస్వామి మాదిగ , రాజారపు బిక్షపతి మాదిగ , తిప్పారపు మల్లేష్ మాదిగ , మంద స్వరాజ్ మాదిగ , జరిపోతుల సారంగపాణి మాదిగ , మంద వర్ధన్ మాదిగ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలి




**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా ఫిబ్రవరి05(మనవార్త ప్రతినిధి):** ఈ నెల 10 వ తేదీన జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ(నట్టల నివారణ ) కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖతో పాటు సంబంధిత శాఖలన్ని సమిష్టి గా విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో ఈ నెల 10తేదీన నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. 1 సంవత్సర%శీ% నుండి 19 సంవత్సర%శీ% లోపు వయసు పిల్లలు 2,36,488 మంది ఉన్నారని వీరందరికి అంగన్వాడి కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ఈ మాత్రలను భోజన అనంతరం ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల వలన పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి జరుగకపోవడం, నీరసంగా ఉ ండటం రక్త హీనతతో చదువు పై శ్రద్ధ చూపించలేక పోతారన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, జిల్లా పరిషత్, జిల్లా పంచాయతీ అధికారి, అన్ని సంక్షేమ శాఖల, విద్యా సంస్థల అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ప్రజలకు నులి పురుగులు ఎలా వ్యాపిస్తాయి ఆరోగ్యం పై వాటి ప్రభావం, రక్త హీనత, మాత్రలు వేసే విధానం, తల్లి దండ్రులకు ఏఎన్ఎం లు, ఆశాలు అవగాహన కలిగించాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ పరిధిలోని పిల్లలకు నులి పురుగు నివారణ మాత్రలు ఇప్పించాలన్నారు. ఒక వేళ ఆ రోజు ఏదైనా కారణాలతో వేయలేక పోయిన వారికి ఫిబ్రవరి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇప్పించాలన్నారు. నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ గురించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలను వేసేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుల వద్ద సంబంధిత మెడికల్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ ఉండే విధంగా చూసుకోవాలని ఉన్నారు. అవసరమైతే అంబులెన్స్ ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ మైక్రో యాక్షన్ ప్లాన్ ను వివరించారు. 1 సంవత్సరం నుండి 2 సంవత్సరం వరకు సగం మాత్రా, 2 నుండి 19 సంవత్సరాల వారికి పూర్తి మాత్రా ఇవ్వడం జరుగుతుందని ఇది నమిలి మింగాలని కోరడం జరిగింది. ఈ మాత్రల వలన ఎలాంటి ఇబ్బంది ఉండదని, ప్రోగ్రాం అధికారులు వారికి కేటాయించిన పిహెచ్సిలలో పర్యవేక్షిస్తారన్నారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈవో విద్యాలత,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మెప్మా డీఎంసీ రజిత రాణి, తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి విరాళం అందజేత



**-కృతజ్ఞతలు తెలిపిన నూకలమర్రి అంబేద్కర్ సంఘ కుల సభ్యులు...**

**వేములవాడ ఫిబ్రవరి 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను తెలంగాణలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న ఛలో హైదరాబాద్" కార్యక్రమంలో భాగంగా లక్ష డప్పులు వేల గొంతుకలు "మహా ప్రదర్శనను విజయవంతం చేయడం కోసం మద్దతుగా కొనయపల్లి గ్రామానికి చెందిన రియాల్టర్ లింగంపల్లి శ్రీనివాస్ విరాళ మందించి మంచి మనసు చాటుకున్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామం నుంచి వెళ్లే ప్రజలకు తన వంతు సహాయంగా 5000 రూపాయలను అందించారు. ఈ విరాళాన్ని హైదరాబాద్ వెళ్లే సమయంలో బస్సు ఏర్పాటుకు అయ్యే ఖర్చుల్లో భాగంగా వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా లింగంపల్లి శ్రీనివాస్ ను శాలువాతో అంబేద్కర్ సంఘ సభ్యులతోపాటు ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బొడ్డు రాములు, దొంతుల అంజని కుమార్, బొడ్డు బాబు, పొత్తూరి అజయ్, గసిగంటి తిరుపతి, దుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు..

## ప్రధాన మంత్రి,కేంద్ర మంత్రుల చిత్ర పటానికి పాలాభిషేకం..



**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీ జె పి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు కొలకాని రాజు ఆద్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబిసి మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కొలకాని రాజు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో విద్య, వైద్య, వ్యవసాయ, రక్షణ, వృత్తి నైపుణ్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేసిందని, ఇది నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు, వ్యాపారవర్గాలకు, ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులకు మేలు చేసే విధంగా ఉందని అన్నారు. సంవత్సర ఆదాయ పన్ను 7లక్షల నుంచి 12 లక్షలకు ఓకేసారి ఐదు లక్షల రూపాయలు పెంచడం దేశ చరిత్రలో ఏ ప్రధాని చేయలేని సాహసం చేసి 12 లక్షల వరకు పెంచి, ఒక పైసా కుడా పన్ను విధించకుండా, రాయితీ ఇచ్చిందని తెలిపారు. ఇది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కి అన్యాయం జరిగిందని, అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, కేంద్ర బడ్జెట్ పై అవాకులు చవాకులు మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, ఓబీసీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కోరే రవీందర్, రాజేష్ ఠాకూర్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్ల నగేష్, యాంసాని సమ్మయ్య,బల్సుకురి రాజేష్, రాచపల్లి ప్రశాంత్, గర్రేపల్లి నిరూపారాణి, ఎనమనగండ్ల రామస్వామి, ఉడుగుల రవికుమార్, శ్రీవర్తి అఖిల్, శ్రీవర్తి ప్రవీణ్, ఉడుగుల మహేందర్, ముకుంద సుధాకర్, అప్పల రవీందర్, కన్నెబోయిన బద్రయ్య, కేశ స్వరూప, మైస లక్ష్మీ, పసునూటి శివ, ఓజ్జా శరత్, తిరుపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్లు స్కూల్లోకి వాహనాలు తీసుకెళ్లొద్దు

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి**




కల్వకుర్తి సీఐ నాగార్జున కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు మైనార్లు వాహనాలు పాఠశాలలోకి తీసుకెళ్లొద్దు ప్రమాదలకు బాధ్యులు కావొద్దు అని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో భాగంగా సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ పట్టణంలోని పలు పాఠశాలలో 8,9,10 వ తరగతి విద్యార్థులు సైకిల్లకు బదులుగా ద్విచక్ర వాహనాలు పాఠశాలలకు తీసుకెళ్లి మైనార్లుగా అతివేగంగా ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది అని ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అని తెలిపారు.అలాగే తల్లిదండ్రులు దయచేసి పిల్లలకు వాహనను ఇచ్చి పాఠశాలలకు పంపరాదు అని సూచించారు. అనంతరం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గారి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. సీఐ నాగార్జున మాట్లాడుతూ మైనార్లు పాఠశాలకు వాహనాలు తీసుకెళ్తే వారి పై శిక్షలు విధించడం జరుగుతుంది. తల్లిదండ్రులు పిల్లల పై శ్రద్ధ వహించాలి అని ప్రమాదాల వలన బంగారు భవిష్యత్తు నాశనం అవుతుంది అని కోరారు. కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, అజయ్,ప్రవీణ్, సాయి,సేవా బృందం గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రవిగౌడ్,లక్ష్మణ్. విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ 28 రోజుల హుండీ ఆదాయం...

**వేములవాడ ఫిబ్రవరి 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**



రూ.1 కోటి,87 లక్షల,20 వేల,966 రూపాయలు.(1,87,20,966 రూపాయలు) బంగారం: 115 గ్రాముల 900 మిల్లి గ్రాములు వెండి: 09 కిలోల 500 గ్రాములు హుండీ లెక్కింపు నందు కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి , ఏసీ కార్యాలయ పరిశీలకులు శ్రీ సత్యనారాయణ , ఏ ఈ ఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.ఎస్పీఎఫ్ మరియు హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లు చూసారు.ఇట్టి హుండీ కౌంటింగ్ నందు శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి వారు పాల్గొన్నారు.

# పేదల సొమ్ము పెద్దలకు పంచుతున్న ప్రధాని

**–సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):**




దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే నిరసన పిలుపు మేరకు సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు జమ్మికుంట గాంధీ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ ప్రజల తక్షణా మౌలిక అవసరాలకు కేంద్ర బడ్జెట్ దారుణంగా ద్రోహం చేసిందన్నారు.మూకుమ్మడి నిరుద్యోగం, వేతనాల కుంగుబాటు, ప్రజల్లో కొనుగోలు శక్తి తగ్గిపోవడం కారణంగా ఆర్థిక వ్యవస్థలో అనేక సమస్యలు వస్తున్నాయన్నారు.ప్రజల డిమాండ్ పరిష్కరించడానికి బదులుగా మోడీ ప్రభుత్వం సంపన్నులకు మరిన్ని రాయితులు ఇచ్చారని ఆరోపించారు.కార్మిక కర్షక లోకానికి కోతలు పెట్టడం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంపన్నులపై బడా కార్పొరేట్ సంస్థలపై పన్నులు విధించడం, ఉపాధి కల్పనకు సహాయపడేలా ప్రభుత్వ పెట్టుబడులను విస్తరించడం, కనీస వేతనాలుకు హామీ బదులుగా అందుకు విరుద్ధమైన పంథాను కేంద్రప్రభుత్వం ఎంచుకుందని,ప్రైవేటు పెట్టుబడులను పెంపొందించి, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేయడం, నిరుద్యోగ సమస్యను ఈ బడ్జెట్ లో పూర్తిగా విస్మరించిందని అన్నారు.ద్రవ్యోల్బణం పరిగణలోకి తీసుకుంటే ఆహార సబ్సిడీలు వ్యవసాయం దాని అనుబంధ కార్యకలాపాలు విద్యా, ఆరోగ్యం, గ్రామీణ అభివృద్ధి, సామాజిక సంక్షేమం, పట్టణాభివృద్ధి రంగాలపై పెట్టే ఖర్చు గత ఏడాది కంటే గణనీయంగా తగ్గిపోయిందని విమర్శించారు. అందుకని ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం, ఉపాధి అవకాశాలు సృష్టించడం, వేతనాలు పెంచడం ద్వారా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు 86 వేల కోట్ల వద్దే నిలిచిపోయింది.12 లక్షలకు ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని పెంచడం వల్ల ఒక వర్గాన్ని ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టింది. కానీ ధరల పెరుగుదల, జిఎస్టి వంటి పన్నులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి గ్రామీణ ప్రాంతాలలో ప్రజల నుంచి పోరాటాలు చేస్తున్నాం.కాబట్టి ప్రస్తుత బడ్జెట్ సవరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ జక్కుల రమేష్, మండల నాయకులు ఎన్డీగా రవీందర్రావు,ఆసాల సార య్య , రాజేశ్వరరావు, పోచాలు, కిరణ్, ప్రవీణ్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో సీసీ రోడ్ పనులు పూర్తి చేయండి

**కల్వకుర్తి ఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి**

**–కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్...**



కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైనా సీసీ రోడ్ పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డిలు పరిశీలించారు. పనులు నాణ్యతగా త్వరిత గతిన చేపటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాలు నాయక్, నాయకులు కుడుముల చంద్రకాంత్ రెడ్డి, నాని యాదవ్, జమ్ముల శ్రీకాంత్ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# కొండపర్తి గ్రామ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**–జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్....**

**ములుగు పిబ్రవరి 5 మనవార్త**



గవర్నర్ దత్తత తీసుకున్న గిరిజన గ్రామమైన కొండపర్తి అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.బుదవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గవర్నర్ జాయింట్ సెక్రెటరీ భవాని శంకర్ ప్రైవేట్ సెక్రటరీ పవన్ సింగ్ లతో కలిసి రాష్ట్ర గవర్నర్ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలంలోని కొండపర్తి గ్రామంను సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సోలార్ ఆర్గనైజింగ్ సిస్టం, మసాలా మేకింగ్, టైలరింగ్ సెంటర్, స్కూల్ అంగన్వాడి భవనాల కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ , వాటర్ సప్లై తదితర అభివృద్ధి పనులను పరిశిలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామములో 79 బిపిఎల్ గృహాలు ఉన్నాయని, 370 మంది జనాభా జీవనోపాధి మెరుగుపర్చుటకు వ్యయసాయం చేసుకొనుటకు 10 ఎకరాల వ్యవసాయ భూమిలో ఒక బోర్ వేయుటకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్,తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# నియోజకర్గ నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

**ఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి.**




3000 మంది మహిళలకు ఉపాధి కల్పన టి ఏ ఎస్ కే –సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్.దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కృషి చేస్తున్నాం.ప్రముఖ ఫాక్స్ కన్ కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగా. టీ.ఏ.ఎస్.కే –సి.ఓ. ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకుమాసబ్ ట్యాంక్ లోని టి ఏ ఎస్ కే కార్యాలయంలోనిర్వహించిన ఇంటర్వ్యూస్ ప్రక్రియలకల్వకుర్తినియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ ఫాక్సకన్ కంపెనీ లో ఉ ంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది.ఈ సందర్భంగా టి.ఏ.ఎస్.కే –సి.ఓ.ఓ. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూనియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని.నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలోటాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో వెంకన్నకు అష్టదళ పాదపద్మార్చన....

**–అంగరంగ వైభవంగా వేంకటేశ్వర స్వామి నిత్య కళ్యాణ..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**



యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా బుధవారం రోజు ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల వేంకటేశ్వర స్వామికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ నిర్వహించడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర స్వామిని దేదీప్య మానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి మహా మంగళహారతులను సమర్పించగా భక్తులు నయనా నందకరంగా స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణ తెలిపారు.

# దేశ జనగణనలో కుల గణన జరపాలి....

**–బీసీ హక్కుల సాధన సమితి డిమాండ్..**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**



దేశ జనగణనలో కుల గణన జరపాలని ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే బీసీలకు 50 శాతం చట్టసభలలో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సూప రెంటెండెంట్ శ్రీనివాస్ రెడ్డికి మెమోరాండం ఇవ్వడం జరిగింది కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని 2 లక్షల కోట్లతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు కేటాయించాలని , రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని బడ్జెట్లో నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని , సబ్సిడీ రుణాలు వృత్తిదారులకు అందించాలని ,బిసి అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీసీ భవన్ నిర్మించాలని మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కళ్లెం కృష్ణ గౌడ్ , ఏషాల అశోక్ నేత బీసీ నాయకులు , బండి జంగమ్మ , అన్యమైన వెంకటేశం , కస్తూరి బిక్షపతి , జల్ది రాములు , గోపగాని రాజు , పేరబోయిన బంగారి , మెరిగ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాలకు అండగా మండల కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయం



**ఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి.**

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి 3000 కాసు శ్రీనివాస్ రెడ్డి 4000 రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలో డప్పు పెద్దయ్య చనిపోవడం జరిగింది ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా 3000 వేల రూపాయలు ఆర్థిక సాహయం చేశారు.మరియు మండల కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్ షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి 4000 ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాంలు, నాయకులు సురేందర్, రవి, శంకర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, మహేష్, విష్ణు, జంగయ్య, శంకరయ్య, కిరణ్, రాములు, యాదయ్య, కృష్ణయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నం మిగిలిందా పార వేయకండి పంచి పెడదాం



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్..**

**వేములవాడ ఫిబ్రవరి 05 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

అన్నం పార వేయకండి పంచి పెడదాం అన్న కాన్సెప్ట్ తో ముందుకు వెళ్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రోజున ఒక కార్యక్రమంలో మిగిలిన ఆహార పదార్థాలను తీసుకొని వచ్చి రాజన్న ఆలయ పరిసరాల్లో ఉంటున్న దాదాపు 100 మంది అన్నార్తులకు పేదలకు పంపిణీ చేయడం జరిగిందని మీ ఇంట్లో గాని ఫంక్షన్ హాలులో గాని ఏవైనా ఆహార పదార్థాలు మిగిలితే ట్రస్ట్ వారికి సమాచారం అందించాలని అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి అన్నం మెతుకుపై ఎవరికి చెందాలో రాసిపెట్టి ఉంటుందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పసుల శ్రీనివాస్ వీరగొని ఆంజనేయులు గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లక్షల డప్పుల-వేల గొంతుల ప్రదర్శన వాయిదా...



**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి: 05 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**

రాజన్న సిరిసిల్లా జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న చేపట్టాల్సిన లక్షల డప్పులు-వెయ్యి గొంతుకలు అనే సాంస్కృతిక మహా ప్రదర్శనను వాయిదా వేస్తున్నట్లు మాన్యులు పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ వారు ప్రకటించారు. కనుక ఈ విషయాన్ని మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలు గమనించాలని,ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం చేసిన నేపథ్యంతో దానిలో జరిగిన లోపాలను సవరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళల్సిన అవసరం ఉన్నదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని ప్రతి ఒక్క మాదిగ కుల బంధువులు గమనించగలరని కోరారు ఇప్పటికే అన్ని గ్రామాల్లో వాహనాలు బుక్ చేసుకున్న మాదిగ మరియు మాదిగ ఉప కులాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికను తేదీని మళ్ళీ ప్రకటించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పట్నం మహేందర్,కాసుపాక సురేష్,మీడియా కోఆర్డినేటర్ కోలాపురం మహేశ్ సీనియర్ నాయకులు పసుల వెంకటి,కాసుపాక కాసుపాక రాములు,దమ్మని మోహన్. బిగుళ్ళ తిరుపతి,పట్నం శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి కేంద్ర మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం..




**-బీజేపీ మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్..**

**ఇల్లంతకుంట ఫిబ్రవరి 5 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ల చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ స్థితిగతినే మారుస్తుందని,బడ్జెట్ కేటాయింపులన్నీ వికసిత్ భారత్ లక్ష్యంగానే జరిగాయని. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ చారిత్రక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని బిజెపి మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ అన్నారు. ఇట్టి బడ్జెట్లో అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు జరిగాయన్నారు. ప్రధానంగా రక్షణ,విద్య,వైద్యం,వ్యవసాయం,స్కిల్ డెవలప్మెంట్ లకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని,అందుకు తగిన విధంగా బడ్జెట్లో భారీగా నిధులుకేటాయించారన్నారు. ముఖ్యంగా క్యాన్సర్ తో పాటు 36 రకాల ప్రాణాంతక వ్యాధులకు సంబంధించిన మెడిసిన్ పై కస్టం డ్యూటీ నుంచి మినహాయించడంతో వాటికి సంబంధించిన మందులు ఇకపై చౌకగా లభిస్తాయన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి మూడు లక్షల నుండి 5 లక్షల వరకు పెంపు,పప్పుధాన్యాల ఉత్పత్తికి సమృద్ధి పథకం,పండ్లు కూరగాయల ఉత్పత్తికి కొత్త పథకం ప్రారంభం చేయడం,పీఎం ధన్ ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టడం లాంటివి రైతాంగానికి ఎంతో తోడ్పాటునిస్తాయన్నారు. 12 లక్షల వరకూ ఇన్కమ్ టాక్స్ లేదని తెలిసిన కోట్లాదిమంది ప్రజలు ఆనందంలో ఉంటే,ప్రతిపక్షాలు మాత్రం ఈ విషయాన్ని జీర్ణించుకోలేక దుఃఖంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మామిడి హరీష్,కొలనూరు ముత్తవ్వ,మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్,మండల నాయకులు లంకోజు చంద్రం,చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి ,అమ్ముల అశోక్ మరియు భూత్ అధ్యక్షులు దూది సుధీర్ రెడ్డి,పిల్లి గోపి,చక్రాల కార్తీక్,పయ్యావుల బాలయ్య,పినికాసి అనిల్,దండ్ల సురేష్ వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిఫ్టు పండు పథకాన్ని నేత కార్మికులతో పాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింపచేయాలి...



**-చేనేత కార్మికుల సంఘం డిమాండ్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఫిబ్రవరి / 05 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జియో ట్యాగింగ్ ఉన్న చేనేత కార్మికులకు త్రిఫ్ట పండు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని , ఈ పథకంతో మగ్గం నేసే నేత కార్మికునికి ఈ పథకం వర్తిస్తుందని , గతంలో నేత కార్మికుల తోపాటు అనుబంధ కార్మికులకు కూడా వర్తింప చేసినారని ఇట్టి విషయమై బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ సూపర్ ఇంటెండెంట్ శ్రీనివాస రెడ్డికి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మెమొరాండం అందజేయడం జరిగింది. అనుబంధ కార్మికులు , రంగులు అద్దె కార్మికులు , నూలువడికే కార్మికుల కూడా త్రిఫ్ట పండు పథకం వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కస్తూరి బిక్షపతి , జల్ది రాములు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ నేత , కార్మికులు ఎలగందుల ప్రభాకర్ , పొట్ట బత్తిని లక్ష్మణ్ , మార్గం రాజు తదితరులు పాల్గొన్నారు.


# జై తెలంగాణ మాల మహానాడు...



**గంభీరావుపేట ఫిబ్రవరి 5 మనవార్త ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క తడిగుడ్డతో మాల సామాజిక వర్గాన్ని గొంతు కోసినరని మేము వాళ్ళను హెచ్చరించ దల్చుకున్నాము నిన్న శమీమ్ కమిషన్ను ఏ రిపోర్ట్ అయితే ఉందో అసెంబ్లీలో కనీసం అసెంబ్లీ ఒక హౌస్ కమిషన్ కమిటీ వేయకుండా మాల ప్రతినిధులను మాదిగ ప్రతినిధుల తోటి రిపోర్టును ఆ రిపోర్టును అధ్యయనం చేయించి దాదాపు మూడు నాలుగు రోజులు అన్న అధ్యయనం చేపించి దాన్ని ఏ విధంగా చేయాలో నిపుణులతో చర్చించి చేస్తే బాగుండేది ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసిందని భావిస్తా ఉన్నాం మరి వర్గీకరణ చేసేటప్పుడు 2011 సెన్సెస్ ఉమ్మడి రాష్ట్రంలో చేశారు ఈరోజు 2024 సెన్సెస్ ప్రకారం 70 లక్షల మంది దళితులు ఉంటే అందులో 30 లక్షల మంది ఉన్నారు మాల సామాజిక వర్గం ఉన్నారు మరి మాల సామాజిక వర్గానికి అన్యాయం చేసే విధంగా ఐదు శాతం రిజర్వేషన్ ఇవ్వడాన్ని మాల సామాజిక వర్గం ముక్తకంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాం మీరు నిజంగా 75 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి మాల సామాజిక వర్గం ఓటు వేసి గెలిపించిన చరిత్ర మొన్న జరిగినటువంటి ఎన్నికల్లో కుడ మాల సామాజిక వర్గమే ఓట్లు వేసి గెలిపించడం జరిగింది మీ ప్రభుత్వం రావడానికి కారణమైన మాలలని ఉమ్మడి రాష్ట్రంలో రిజర్వేషన్లు కొట్టివేసింది మరి ఈరోజు మీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసేటువంటి పద్ధతిని తీవ్రంగా ఖండిస్తున్నాం. 10 శాతం మాదిగలకు ఐదు శాతం మాలల కంటే మాలా మాదిగ ఉపకులాలను ఒక గ్రూపులో పెట్టి మూడు శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉండే బి గ్రూపులో మాల సామాజిక వర్గాన్ని పెట్టి 5 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉండే అదేవిధంగా సి గ్రూపులో మాదిగలకు ఏడు శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సి ఉండే మరి మేము అందరం కూడా మాల సామాజిక వర్గంగా కాంగ్రెస్ పార్టీకి విధానాలను తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం మీరు మాల వ్యతిరేక పార్టీ అని మీరు నిరూపించుకున్నారు యావత్ తెలంగాణ చీకటి రోజుగా మేము భావిస్తున్నాం. అంతేకాకుండా ముఖ్యంగా బీజేపీ పార్టీ కానీ బి ఆర్ఎస్ పార్టీ నుండి మాట్లాడినటువంటి కేటీఆర్ కూడా ఆ యొక్క వర్గీకరణ ఇది సరైనది కాదు ఇలా చేయొద్దు మాట్లాడకపోవడం మేం తీవ్రంగా ఖండిస్తున్నాం అంతేకాకుండా ఆ లెక్కలు తప్పుల తడకగా ఉందని గుర్తు చేస్తా ఉన్నాం ఈరోజు 2024 లెక్కల ప్రకారం 70 లక్షలు ఉంటే 2011 ప్రకారం ఎలా ఇలా చేస్తారని విషయాన్ని గుర్తు చేస్తా ఉన్నాం ఈరోజు రాజకీయ పార్టీలు అన్నిటికీ కూడా హెచ్చరిక చేస్తా ఉన్నాం తెలంగాణలో 30 లక్షల మంది మూడు రాజకీయ పార్టీలకు వ్యతిరేకంగా ఒక ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారడానికి మొత్తంగా కూడా తెలంగాణలో ఉన్న మాలలంతా కూడా వర్గీకరణ చేసిన తీరును వ్యతిరేకిస్తున్నాం మాలలంతా అన్ని మండల కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ లు రాస్తారోకలు చేయాలని హెచ్చరిక చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా ప్రధాన కార్యదర్శి దోసల ప్రేమ్ కుమార్ జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు దోసల శంకర్ మద్దెల బాలరాజు దుబాసి నాంపల్లి దోసల గోపాల్ దువ్వాసి నాంపల్లి దేవల రామచంద్రం ఎడ్ల స్వామి టేకుమల్ల బాలకిషన్ మద్దెల రాములు దోసల రామచంద్రం టేకుమల్ల కిషన్ మాల మహానాడు మహిళా నాయకురాలు బండ భాగ్య టేకుమల్ల గౌర బోమ్మడి సుగుణ లక్కం నరసవ్వ టేకుమల్ల సువర్ణ పాకనాటి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి ప్రజలకు 90 కోట్ల కుచ్చుటోపి తొడిగించిన ముజమిల్



**కల్వకుర్తిఫిబ్రవరి 5 మన వార్తా ప్రతినిధి**

**-చాక చక్యంతో పట్టుకున్న కల్వకుర్తి సీఐ నాగార్జున.ఎస్సై మాధవరెడ్డి...**

కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ లో ఉన్న జామియా మసీద్ లో నమాజ్ చదివించే ముజమిల్ అనే వ్యక్తి కల్వకుర్తి ప్రజల దగ్గర లక్షల కోట్ల రూపాయలు మోసం చేశాడని కొందరు వ్యక్తులు అతనిపై కల్వకుర్తి సిఐ నాగార్జున. ఎస్సై మాధవరెడ్డి.కి ఫిర్యాదు చేయడం జరిగింది.ఎంతో చాకచక్యంతో ప్రజలను మోసం చేసిన ముజమిల్ అనే వ్యక్తిని పట్టుకొని ఈరోజు ఉదయం 11 గంటలకు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న బాధితులు కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కి తండోపతండాలుగా రావడం జరిగింది. కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లోని డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మీడియా సమావేశం నిర్వహించారు. డి.ఎస్.పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలోని హనుమాన్ నగర్ కాలనీ లోని జామియా మసీద్ లో మౌలానగా ఉన్న ముజామిల్ అనే వ్యక్తి ఉండి కల్వకుర్తి ప్రజలతో సన్నితంగా ఉంటూ రియల్ ఎస్టేట్ లో స్టాక్ మార్కెట్ లో బెట్టింగ్ లు పెడితే అధిక డబ్బులు అధిక లాభాలు వస్తాయని చెప్పి 20 మంది ఏజెంట్లను పెట్టి 2020 నుండి 2023 అక్టోబర్ 23 వరకు 90 కోట్ల రూపాయలు వసూలు చేశాడని ఒక సంవత్సరం నుండి భార్య పిల్లలతో తప్పించుకుని తిరుగుతున్నాడని బాధితుల దగ్గర తీసుకున్న డబ్బులు రియల్ ఎస్టేట్.స్టాక్ మార్కెట్ బెట్టింగ్ లలో వచ్చిన డబ్బులను సుమారు 50 కోట్ల రూపాయలను బాధితులకు ఇవ్వడం జరిగిందని ముజామిల్ దగ్గర ఉన్న వ్యక్తి అనారోగ్య పాలై చనిపోవడం జరిగిందని. ముజమిల్ అనే వ్యక్తి దగ్గర 50 లక్షల విలువచేసే చెక్కులను అలాగే కొన్ని డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకోవడం జరిగిందని అతనిని ముందుగా కోర్టులో ప్రవేశపెట్టి తర్వాత కస్టడీలోకి తీసుకోవడం జరుగుతుందని ఇప్పటివరకు పదిమంది బాధితులే వచ్చారని మిగతావారు ఎవరు ఫిర్యాదు చేయలేదని రాలేదని ఈరోజు చాలా మొత్తంలో బాధితులు వచ్చారని అందరి వాదనలు తీసుకొని అతనికి ఎంత ఇచ్చారు వాళ్లకు ఏ విధంగా ఇప్పించాలి బాధితుల దగ్గర ఏఏ ఆధారాలు. పత్రాలు ఉన్నాయి ఏఏ డాక్యుమెంట్లు ఉన్నాయి చూసిన తర్వాత అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముందుగా అతనిని కోర్టులో ప్రవేశపెట్టి తర్వాత కస్టడీలోకి తీసుకొని బాధితులకు ఏ విధంగా న్యాయం చేయాలో చేస్తామని ఆయన అన్నారు. ముజమిల్ అనే వ్యక్తి ఏజెంట్ లు గా ఉన్న వ్యక్తులకు ఎక్కువ మందిని చేర్పిస్తే కొందరికి కార్లు కొందరికి బైకులు మరికొందరికి విహారయాత్రలు ఇలా ఆశపెట్టి 90 కోట్ల రూపాయలు వసూలు చేశాడని 50 కోట్లు బాధితులకు తిరిగి ఇచ్చాడని ఇంకా 40 కోట్లలో 14 కోట్లు ఒక దగ్గర ఇంకో దగ్గర 14 కోట్లు ఇంకో దగ్గర మూడు కోట్లు పెట్టుబడులు పెట్టడం జరిగిందని డిఎస్పి వెంకటేశ్వర్లు మీడియా మిత్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున ఎస్సై మాధవరెడ్డి తో పాటు కల్వకుర్తి కానిస్టేబుల్స్ నజీర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ ప్రెస్ క్లబ్ లో జర్నలిస్ట్ డాకూరి రాజశేఖర్ జన్మదిన వేడుకలు




**– ముఖ్య అతిథిగా హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్..**

**కమలాపూర్ మన వార్త ప్రతినిధి ( ఫిబ్రవరి 5 )**

కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ (టీజేయూ) కమలాపూర్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో తెలంగాణ పత్రిక రిపోర్టర్ జన్మదిన వేడుకలు టీజేయు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కమలాపూర్ టీజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ మాట్లాడుతూ తెలంగాణదిన పత్రిక కమలాపూర్ మండల రిపోర్టర్ డాకూరి రాజశేఖర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని విలేకరి గా ఇంకా ఉన్నత స్థాయికి ఎదగాలని అయన అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి టీజేయు సభ్యులు రాజశేఖర్ ని ఆశీర్వదించారు. తెలంగాణ దిన పత్రిక రిపోర్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నాకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులందరికి మరియు తెలంగాణ పత్రిక పాఠకులకు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల సహాయ కార్యదర్శి ఎండి. సందాని, సహాయ కార్యదర్శి పుల్ల సందీప్ తదితరులు పాల్గొన్నారు.


## మిషన్ భగీరథ నీటి సరఫరాలో రెండు రోజులు అంతరాయం




**హుజురాబాద్, ఫిబ్రవరి5(మన వార్త )**

ఎల్ఎండి కాలనీ లోని మిషన్ భగీరథ ప్రధాన పంపుహౌస్ లోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మత్తు పనుల కారణంగా మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాలకు నీటి సరఫరాలో 06.02.2025, 07.02.2025 తేదీ లలో మరమ్మత్తు పనుల కారణంగా నీటి సరఫరాలో అంతరాయం కలుగునని,రెండు రోజులు అంతరాయం ఉంటుందని,కావున ప్రజలు సహకరించాలని హుజురాబాద్ మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె.రామ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లైలా విశ్వక్ సేన్ కి డబ్బింగ్ చెప్పింది ఎవరంటే..?




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ సినిమా అంటే సంథింగ్ స్పెషల్ అన్నట్టే అనుకునేలా చేశాడు. యువ హీరోల్లో తన డ్యాషింగ్ అండ్ డేర్ నెస్ తో నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న విశ్వక్ సేన్..చేస్తున్న సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా సరే కొత్త సినిమాతో మరింత ఎనర్జీతో వస్తుంటాడు. ప్రస్తుతం విశ్వక్ సేన్ లైలా సినిమాతో రాబోతున్నాడు. ఈ సినిమాను షైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి నిర్మించగా రామ్ నారాయణ డైరెక్ట్ చేశారు. ఈ సినిమాలో ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటించింది.లైలా టైటిల్ కి తగినట్టుగానే విశ్వక్ సేన్ ఈ సినిమాలో లేడీ గెటప్ తో కూడా సర్ ప్రైజ్ చేయనున్నాడు. ఆల్రెడీ టీజర్ తో సినిమాపై బజ్ క్రియేట్ చేయగా సినిమా తప్పకుండా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని చెబుతున్నారు. ఐతే ఈ సినిమాలో విశ్వక్ సేన్ సోను మోడల్ ఇంకా లేడీ గెటప్ లైలా అంటూ రెండు పాత్రల్లో నటించాడు.లైలాగా విశ్వక్ సేన్ తనను తాను మార్చుకున్న తీరు అయితే నెక్స్ట్ లెవెల్ అనిపించింది. ప్రేక్షకులను అలరించేందుకు ఎంతటి రిస్క్ అయినా చేస్తానని మరోసారి ప్రూవ్ చేశాడు విశ్వక్ సేన్. ఐతే లేడీ గెటప్ అయితే వస్తుంది కానీ లేడీ వాయిస్ అంటే కష్టం ఆ సాఫ్ట్ నెస్ ఎంత ట్రై చేసినా సరే రాదు. అందుకే లైలా సినిమాలో విశ్వక్ సేన్ కి ప్రముఖ సింగర్ శ్రావణ భార్గవి డబ్బింగ్ చెప్పినట్టు తెలుస్తుంది. సింగర్ గానే కాదు సినిమాల్లో హీరోయిన్స్ కి డబ్బింగ్ కూడా చెబుతుంది శ్రావణ భార్గవి. లైలా సినిమాలో విశ్వక్ సేన్ పాత్రకు పర్ఫెక్ట్ డబ్బింగ్ చెప్పి అలరించిందని తెలుస్తుంది. మరి సోను వర్సెస్ లైలాగా విశ్వక్ సేన్ ఏ పాత్రలో ఎక్కువ మెప్పించాడు అన్నది ఫిబ్రవరి 14న రిలీజ్ రోజు లెక్క తేలుతుంది.

## మోడీ నియంత పాలనగా తీసుకువచ్చిన, మూడు వ్యవసాయక నల్లా చట్టాలు కార్మిక చట్టాలను దేశప్రజలు ప్రతిఘటించాలి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 5 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్ మంచికంటి భవన్సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర రైతు కార్మిక సంఘాల ప్లాట్ఫామ్ జాయింట్ కమిటీల ఆధ్వర్యంలో మంచి కంటి భవన్ లో సలిగంటి శ్రీనివాస్, కుల్సోత్ ధర్మ,బుర్ర వెంకన్న, ఎస్ కే ఉమర్ భూక్య కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులోఎస్ కే యం. జిల్లా రాష్ట్ర నాయకులుముత్యాల విశ్వనాథం,ఏజె రమేష్, గుమ్మడి నరసయ్య, జడ సీతారామయ్య, కందగట్ల సురేందర్ లో పాల్గొని ప్రసంగిస్తూఈనెల 5న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మరియు వ్యవసాయక నల్ల చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలనుఉపసంహరించుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా. కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహణ జరిగింది. నరేంద్ర మోడీ కేంద్రంలో నియంతగా కొనసాగుతూ వ్యవసాయక మూడు నల్ల చట్టాలను, 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక కర్షకులకు కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన. వైఖరినిఅన్నారు. 13 నెలలు వెముకలు కోరిక చలిలో 760 మంది రైతుల బలిదానాలతో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడి సెంటర్లో విరోచితమైన రైతాంగ ప్రతిఘటన పోరాటాలు జరిగాయని భారత దేశ చిత్రపటంలో సువర్ణ అక్షరాలతో అవి లిఖించదగినవని ఈ సందర్భంగా రైతు పోరాటాలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెల్లుబుక్కిన రైతు పోరాటాలను చూసిన బిజెపి ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుంటామని లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి, తమ ఎన్నికల ప్రయోజనాల కోసం పచ్చి మోసకారితనాన్ని మోడీ ప్రభుత్వం దివాలా కోరు విధానాన్ని అనుసరించిందని బ్రహ్మలజాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యం కొరకు దేశం పెట్టుబడిదారులకు ఆదానీ అంబానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా మోడీ సంస్కరణ ఆర్థిక విధానాలు ఉన్నాయని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. దానికి నిదర్శనమే దేశ ఆర్థిక బడ్జెట్ రూపకల్పన గా ఉంది, బీహార్ తదితర ఎన్నికల నేపథ్యంలో సూసంపన్నుల గెలిపించుకోవడం కోసం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల బడ్జెట్ సంపన్నుల కోసం ఏర్పాటుచేసిన విధంగా ఉన్నది తప్ప అట్టడుగు వర్గాలకు పేదలకు పనికొచ్చే బడ్జెట్ లాగా లేదని విమర్శించారు. ముఖ్యంగా ఆదాని అంబానీ కార్పొరేషన్ ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ జేబులు నింపుతుందని మండిపడ్డారు ఈ దేశానికి రైతే రారాజు రైతే వెన్నుముకని చెప్పే కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచి, పెట్టుబడుదారులకు కట్టు బానిసలుగా చేసే నల్ల మూడు వ్యవసాయక చట్టాలను, 44 కార్మిక చట్టాలను బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కార్మికులకు మెడకు ఉరిత్రాడుల బిగించే క్రూరమైన చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని ఈ వైఖరిని ప్రతి ఒక్కరు ఎండగట్టాలని మోడీ ఆర్థిక పారిశ్రామిక సంస్కరణ విధానాలని ప్రజలు దేశవ్యాప్తంగా ప్రతిఘటించాలని,ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యమై మోడీ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద బహుళ జాతి విధానాలని తూర్పాల పట్టాలని దేశ ప్రజలకి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త ముసుగులో భూదందాలకు మద్దతు..



**– భూ కబ్జాదారుడే దొరగా చలామణి అని సదరు యజమాని ఆరోపణ..**

**జమ్మికుంట ఫిబ్రవరి 05( మన వార్త ప్రతినిధి):**

సామాజిక కార్యకర్త ముసుగులో భూదందాలకు మద్దతు తెలిపేవారి పై చర్యలు తీసుకోని సామాన్య ప్రజలకు న్యాయం చేయాలని భూ యజమానులు అధికారులను కోరుతున్నారు. జమ్మికుంట పట్టణంలోని కోరపల్లి రోడ్డుకు ఆనుకుని ఉన్నటువంటి సర్వేనెంబర్ 464, 465,లో మరి వాని పలికి చెందిన రిటైర్డ్ ఎంప్లాయ్ ఏనుగు జయపాల్ రెడ్డి ఇతను 2000 సంవత్సరంలో పట్టేధార్ అయినటువంటి వడ్డేపల్లి బుచ్చి రాజలింగం, 1953 నుండి పట్టదారిగా ఉన్నాడు ఇతను 1975లో యాంసానిచంద్రమౌళి, అయిత భద్రయ్య ల కు పట్టా చేయడం జరిగింది. తదనంతరం 1800 గజాలు ఏనుగు జైపాల్ రెడ్డి ,ఏలేటి భూమిరెడ్డి మర్రివానిపల్లి ల కు కొనుగోలు చేయడం జరిగిందని. ఇందులో నుండి దాదాపుగా 1500 గజాల అమ్మడం జరిగిందని. అందులో 1000 గజాల వరకు ఇల్లులు కూడా కట్టుకోవడం జరిగిందని,అందులో జూపాక ఏసురత్నం, వనపతి రెడ్డి ,చంద్రగిరి పోచాలు, సత్య ప్రకాష్ ఐస్క్రీమ్ వాళ్లు, తర్వాత చివరిలో గుండెరాజు ఆటో డ్రైవర్ ,మూవీ లింగారెడ్డి, కొత్త పెల్లికి చెందిన ఓమ్ని రుమాన్ లు కొనుగోలు చేసినారు మొత్తం 1800 గాజాలో నాకు ఉన్నటువంటి 297 చదరపు గజములు స్థలం ఉన్నది మిగతాది మొత్తం అమ్మడం జరిగింది అందులో ఇల్లులు కట్టుకున్నారు అయితే 2004లో గుండె రాజు కు రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న స్థలాన్ని అమ్మినటువంటి118 గజములు దగ్గర ఈ లొల్లి ప్రారంభం అయింది గుండె రాజును ఇల్లు కట్టనీయకుండా నాకు ఇందులోనుండి దారి ఉందని కట్టనీయకుండా మొట్టమొదలు కాటిపెల్లి రాజు అనేటువంటి అతను పోలీస్ స్టేషన్ పోయి మమ్మల్ని పిలిపించడం జరిగింది. అట్టి సమయంలో మాకు ఉన్నటువంటి దస్తావేజులు చూయించిన తరువాతవాటి అధికారులు కూడా నీ దగ్గర ఉన్న పేపర్లను తీసుకురమ్మని తెలిపినారు. కానీ అతను తీసుకురాలేదు 2004 సంవత్సరంలో ఎంఆర్ఓ సంతకం ఫోర్జర్ చేసి ఒక పహాని పుట్టించి బుచ్చి రాజలింగం ఇతని తల్లికి అమ్మినట్టు ఒక దస్తావేజు పుట్టించి 2020 సంవత్సరం ధరణిలో 465 లో 5 గుంటలు 464లో 4 గుంటల భూమిని ఆన్లైన్లో వచ్చే విధంగా చేసుకోవడం జరిగింది దాదాపు 10 గుంటలు భూమి చేసుకున్నాడు కానీ అక్కడ ఐదు గుంటల భూమి కూడా లేదు రెండు గుంటల భూమి కూడా ఖాళీగా లేదు. మరి దాదాపు దీని యొక్క ఖరీదు మూడు కోట్ల రూపాయలు అవుతాయి మరి ఇతని గత చరిత్ర చూసినట్టయితే ఇతని సొంత ఊరు కనుకుల గిద్దె ఇతని మీద హుజురాబాద్ లో పలు కేసులున్నాయి వీణవంకలో కూడా కేసు ఉంది ఇతను చేసే పని సుతారి పని మరి ఈ మూడు కోట్ల రూపాయల భూమి ఎలా కొన్నాడు అనేది ఒక క్వశ్చన్ మార్క్ అయితే ఈ వడ్డపల్లి బుచ్చిరాజు లింగం అనేటువంటి వ్యక్తి 1999లో తీర్థయాత్రలకు వెళ్లి ఈరోజు వరకు కూడా రాలేదు అతను లేడు ఆచూకీ లేదు మరి ఇంటి వాళ్ళకే దొరికనటువంటి వ్యక్తి 2004లో అమ్మినట్టు ఎట్లా రాయించుకున్నారు అలాగే అతను ఆ కాలంలోనే గవర్నమెంట్ టీచర్ కాబట్టి ఆయన ఇంగ్లీషులో సంతకం పెట్టేవాడుఆయన సర్వీస్ బుక్కు లో గాని అతను మాకు చేసినటువంటి రిజిస్ట్రేషన్ పేపర్లలో కూడా ఇంగ్లీష్ సంతకమే పెట్టాడు కానీ వీళ్ళు ఒక తెలుగు సంతకం పెట్టి సాదా బయానము అందులో తండ్రి పేరు తప్పుగా రాసిండ్రు ఇవన్నీ పెట్టి కోర్టులో ఇతనిదే ఒరిజినల్ డాక్యుమెంట్ నాదే అని వారే నా భూమిని కబ్జా చేస్తున్నట్టు కోర్టు పోయి ఒక పిటిషన్ వేసినాడు మేము ఎమ్మార్వో దగ్గరికి పోతే ఎమ్మార్వో విచారణ జరిపి ఇది దొంగ డాక్యుమెంట్ అని నా యొక్క సంతకాన్ని ఫోర్జరీ చేసి ధరణికి వచ్చే విధంగా చేశాడని ఒక నివేదిక సమర్పించినాడు దీని ఆధారంగా ఇతనిపై పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు అయినదని,ఇప్పటికి కూడా కండిషన్ బెయిల్ పై ఉన్నాడు ఈ సమస్య ఇలా కొనసాగుతుండగా నిన్న మొన్నటి వరకు సామాజికవేత్త ముసుగులో తిరుగుతున్నటువంటి ఎండి సాబీర్ అలీ, అంబాల రాజు వీరు డబ్బులకు ఆశించి బయటికి తీస్తే ఎంతో కొంత లాభం జరుగుతుందని లాభార్జనతోనే ఈ సామాజిక వ్యక్తుల ముసుగులో వీళ్లను బయటికి తీసుకొచ్చి అట్టి భూమిలో నిరాహార దీక్ష చేయించి, ప్రభుత్వ అధికారులపై రెవెన్యూ అధికారులపై పోలీసు వ్యవస్థపై తప్పుడు ఆరోపణలు చేస్తూ వీరు సామాజిక వేత్త ముసుగులో చలామణి కావడానికి ఈ మార్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని,ఇదంతా కూడా ప్రజలు చూస్తున్నారు ఇలాంటివారిలను ప్రజలు నమ్మొద్దని కటిపల్లి రాజు ఒక మోసగాడు ఇలాంటి వ్యక్తికి మీరు మద్దతిస్తూ పాత్రికేయులను తప్పుదోవ పట్టించేటువంటి ప్రయత్నం గత 15 రోజుల నుండి జరుగుతుంది. కనుక ప్రతి విషయాన్ని ప్రజలందరూ గమనిస్తున్నారు ప్రజలారా ఇలాంటివన్నీ నమ్మొద్దని కోరుకుంటున్నాం ఇంకా ధనవంతులను గానిఅందులో భూమిని వీళ్ళు ఒకటి వేసి నిరాహార దీక్ష చేయండి తర్వాత ప్రజాప్రతినిధులపై తప్పుడు ఆరోపణలు చేయించుకుంటూ నిన్న ఒక ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది వాస్తవానికి ఆ ప్రెస్ మీట్ పెట్టినటువంటి స్థలం కొత్త పెల్లికి చెందినటువంటి ఉమెన్ ఉమ్మేరుమాన్ ఇంకా వారు కూడా స్పందించి నిన్న పోలీస్ స్టేషన్లో బిజీయా చేయడం జరిగింది వీరిపై కాట్రపల్లి రాజు కాట్రపల్లి సంధ్యారాణి తాటిపల్లి లక్ష్మి అలాగే ఎండి సాబీర్ అలీ, అంబాల రాజులపై నిన్న కేసు నమోదు కూడా చేయడం జరిగింది ప్రజలు గుర్తించాల్సిన విషయం ఏమిటంటే మేము 50 సంవత్సరాల నుండి దాదాపు 75 సంవత్సరాల నుండి ఇది పట్టా భూమి 75 సంవత్సరాల నుండి కబ్జాలనే ఉన్నాను ఈ 75 సంవత్సరాల కింద ఏదైతే యాంసాన్ని చంద్రమౌళి హైదరాబాద్ కొనుగోలు చేసినప్పుడు కాటిపల్లి రాజు అనేటువంటి వ్యక్తి పుట్టాలి ఊరే కాదు అతను కూడా ప్రజలు గుర్తించాలి ఇట్లాంటి సామాజికవేత్త ముసుగులో ఎవరైతే భూములు కొనుగోలుదారులపై బ్లాక్ మెయిలింగ్ వ్యవహారం చేస్తున్నటువంటి వీరుపై ప్రభుత్వం చట్టరితే చర్య తీసుకోవాలని ఇది ప్రజలకు తెలవడం కోసం ప్రజలు నిజాన్ని తెలుసుకోవడం కోసం ఇది మా యొక్క ప్రయత్నం తప్ప మాకు అన్ని హక్కులున్నాయి ఏదో మేము మా భూమి పోతుందని అది కాదు మేము తప్పు చేయలేదు మాకు 1975 నుండి అప్పులు ఖాళీగా ఉన్నాం ఏదో తప్పుడు కాగితం సృష్టించి కేవలం ధరణిలో ఆన్లైన్ వచ్చినంత మాత్రాన కాదు కనుక ప్రభుత్వం గుర్తించాలి ఈ సామాజిక వేత్త ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తున్నటువంటి వారిపై చట్టరితే చర్య తీసుకోవాలని ప్రజలందరూ గుర్తించాలి ఇలాంటి వారు ఎక్కడన్నా వచ్చి ఇంకెవరినైనా ఇబ్బందులు పెడితే ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేయాలని అసలు భూ యజమానులు మీడియా తో గోడు వెళ్ళబోసుకున్నారు.